
# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం | 19 మార్చి 2025 | పేజీలు 8

By Regd. Post with Acknowledgement Due

HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Complex, Ameerpet,
Hyderabad -500038.

Lr.No.News Arcticle/Dundigal//PLG/MEDHMDA/2024 | Date:06.02.2024

To,
The Additional Collector (ULBs),
Integrated District Office Complex,
Antaipally Village,
Shamirpet Mandal,
Medchal- Malkajgiri Dist
Telangana-500078.

Sir,

Sub: HMDA – Planning – Medchal – News Article published in Pen Power with a title" Prajaprathinidulaku.. Yenni Prayojanalu- Unauthorized constructions of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits– Request to instruct the concerned to take necessary action and report compliance - Reg.

Ref: 1. Lr.No.1803/Policy /PLG/HMDA/2020, dt.19.03.2020
2. News Article published in Pen Power dt: 25.01.2024.

******

Vide reference to the subject and reference 2nd cited, News item published in Pen Power with a title "Prajaprathinidulaku.. Yenni Prayojanalu" regarding Unauthorized construction of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits, Medchal-Malkajgiri Dist.

In this regard, you are requested to give necessary instructions to the concerned to verify the news article and take necessary action on the unauthorized construction of sheds if any taken up in Government land in Sy.No.77,78 &131 etc of Dundigal and also instruct them to report compliance within 7 days from the date of receipt of this letter to this office so as to take further necessary action.

Encl: News Article published in Pen Power dt: 25.01.2024

Yours faithfully

For Metropolitan Commissioner

Copy to:
1. The Commissioner, Dundigal Municipality, Medchal- Malkajgiri Dist. Pincode-500043.
2. The Tahsildar, Dundigal- Gandimaisamma, Medchal- Malkajgiri Dist. Pincode-500043.

//t.c.f.b.o//

DAO-II (BR), HMDA

చర్యలు చేపట్టాలని హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలు..

- "హెచ్ఎండిఏ-లోకల్‌బాడీ" చర్యలకు ఆదేశించినా ముడుపులకే ప్రాధాన్యత..
- పాక్షిక చర్యలతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు బహిరంగ సహకారం..
- కూల్చివేసిన అక్రమ కట్టడాలకు భేరం కుదుర్చుకుని విధులు తాకట్టు..

# కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో..!

# బరితెగించి పనులు..!

- హెచ్ఎండిఏ- లోకల్‌బాడీ.. ఆదేశాలు బేఖాతర్..
- బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలకు..! రెవెన్యూ, మున్సిపల్ అండ..?


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, మార్చి 18:

ఇటు రెవెన్యూ అధికారులు..! అటు మున్సిపల్ అధికారులు..! ఇద్దరు బీఆర్ఎస్ నాయకుల అక్రమ కట్టడాలకు, ఉక్కు కవచంగా మారి, బరితెగించి సహకరిస్తున్నారు.. 2024 జనవరి 25న "ప్రజాప్రతినిధులకు ఎన్ని ప్రయోజనాలో" అన్న శీర్షికతో పెన్ పవర్ దినపత్రికలోని వార్తా కథనానికి స్పందించిన హెచ్ఎండిఏ కమిషనర్ లోకల్‌బాడీని ఆదేశించారు.. మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ 2024 ఫిబ్రవరి 6న, దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్‌కి..!దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కు సంబంధిత అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. అయినప్పటికీ అప్పట్లో బీఆర్ఎస్ హయాంలో అధికారులు ఉడతభక్తిని ప్రదర్శించి, నేతల నిర్మాణాలకు సహకరించారు.. ప్రభుత్వ భూమి సరిహద్దులో ఉన్నప్పటికీ రెవెన్యూ "ఎన్‌వోసి" ప్రస్తావనపై తహశీల్దార్ ప్రశ్నించకుండా సహకరించగా.! అనుమతులు లేకపోయినా అప్పటి మున్సిపల్ కమిషనర్ మూడు అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచారు.. ఈ వ్యవహారం ఇద్దరు అధికారుల చేతివాటాన్ని బట్టబయలు చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు.. ప్రశ్నించే వారు లేకపోతే రెవెన్యూ భూములను కట్టబెడతారా..? ప్రభుత్వ భూమి కబ్జాను పేర్కొన్న తహశీల్దార్, చర్యలెందుకు తీసుకోలేదు..? మాజీ కౌన్సిలర్ అక్రమ షెడ్డును కూల్చివేసిన తర్వాత మళ్ళీ నిర్మించడానికి మున్సిపల్‌కి ముట్టిన ముడుపులెన్ని..? హెచ్ఎండిఏ, లోకల్‌బాడీస్ ఆదేశాలు ధిక్కరించిన అధికారులపై కలెక్టర్ చర్యలేవి..



2024 అక్టోబర్ 17న కూల్చివేసిన ఫైల్‌ఫోటో..



బహదూర్‌పల్లి ప్రభుత్వ భూమి కబ్జాతో, మున్సిపల్ పర్మిషన్ లేని అక్రమ కట్టడం..


-2లో


- బహదూర్‌పల్లి సర్వే నెం.128 పట్టా భూమితో.! 131 ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- పట్టా భూమి పక్కనే ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ రెవెన్యూ ఎన్ఓసి లేదు..
- మూడు అక్రమ కట్టడాలకు మున్సిపల్ అనుమతులు లేవు..
- టెక్ మహీంద్రా సమీపంలో సర్వే నెంబర్ 77, 78 లో భారీ అక్రమ షెడ్డు కట్టడంపై..
- బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలపై చర్యలకు 2024 ఫిబ్రవరి 6న ఆదేశాలు..
- హెచ్ఎండిఏ-లోకల్‌బాడీ ఆదేశాలతో అక్రమ షెడ్డుపై 2024 జూలై 3న కూల్చివేత..
- అక్టోబర్ 17న మరో 3 అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్ మొక్కుబడి చర్యలు..!
- కూల్చివేసిన ఇద్దరు బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాల్లో యధావిధిగా పనులు పూర్తి..

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు



హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత ఫిర్యాదు చేయడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్‌కు, కార్పొరేటర్‌కు హనీమూన్ నడుస్తుందని ఆయన చేసిన వ్యాఖ్యలే కేసుకు కారణం.బీఆర్ఎస్ నేత, ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. తనపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత ఎల్‌బీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సుధీర్ రెడ్డిపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ తో హస్తినాపురం కార్పొరేటర్ కు హనీమూన్ నడుస్తుందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై తాజాగా కేసు నమోదైంది.

## స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే.. దళితులకు అండగా కాంగ్రెస్

హైదరాబాద్ పెన్ పవర్:స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితలకు కాంగ్రెస్ అండగా ఉంటోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఎస్సీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్..రాజకీయాలను పక్కన పెట్టి సంపూర్ణ మద్దతు పలికారని తెలిపారు. వర్గీకరణకు మద్దతిచ్చిన పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు రేవంత్. వర్గీకరణ కోసం అనేక పోరాటాలు జరిగాయన్నారు. వర్గీకరణ కోసం ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని


-3లో




# కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో..! బరితెగించి పనులు..!




హెచ్‌ఎండిఏ లోకల్‌బాడీ ఆదేశాలతో కూల్చివేసిన అక్రమ షెడ్డు..ఫైల్ ఫోటో..



వెంటనే దుండిగల్ మున్సిపల్ అధికారుల సహకారంతో ఇలా..




## రెవెన్యూ 'ఎన్‌ఓసి' లేదు..! మున్సిపల్ అనుమతులు లేవు..!

దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం. 128 పట్టాభూమితో..!సర్వే నెం. 131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మిస్తున్న..! బీఆర్ఎస్ నేతకు చెందిన మూడు అక్రమ భవన నిర్మాణాలకు.. రెవెన్యూ నుండి 'ఎన్‌ఓసి' లేదు.. మున్సిపల్ అధికారుల నుండి నిర్మాణ అనుమతులు లేవు..! అయినప్పటికీ యధేచ్ఛగా పనులు చేపట్టడం అధికారుల చేతివాటానికి నిదర్శనం.. ప్రభుత్వ భూమికి, పట్టా భూమికి సరిహద్దు ఉన్నట్లయితే రెవెన్యూ ఎన్‌వోసి తప్పనిసరి..!కానీ కబ్జా చేసేది ఓ బీఆర్ఎస్ నాయకుడు అయినందునే సంబంధిత అధికారులు సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. 2024 ఫిబ్రవరి 6న హెచ్‌ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలతో..! గత అక్టోబర్ 17న రెవెన్యూ, మున్సిపల్ సంయుక్తంగా కూల్చివేశారు.. అయినప్పటికీ మళ్ళీ యధావిధిగా పనులు కొనసాగించి రంగులు వేశారు.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా మామూళ్ళ మత్తులో చర్యలకు దూరంగా ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. కూల్చివేసిన బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలు మళ్ళి ఎందుకు నిర్మించారో, ఏ అధికారుల ప్రమేయం ఉందో "హెచ్‌ఎండిఏ–లోకల్‌బాడీ" అధికారులు తేల్చాలి.. అక్రమ కట్టడాలకి అనుమతులు లేవని తెలిసిన..! దుండిగల్ మున్సిపల్ అధికారులు..! 131 ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోలేదు..? ముడుపులే కారణమా..?



చర్యలకు లోకల్‌బాడీ ఆదేశాలు ఉన్నప్పటికీ.. మున్సిపల్ అధికారుల సౌజన్యంతో పూర్తి.. తాజా ఫోటో..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ, దుండిగల్ మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరించడానికే విధులు నిర్వర్తిస్తున్నారా..? అనే విధంగా వ్యవహరిస్తున్నారు.. ప్రభుత్వ భూమి ఆక్రమణతో అనుమతుల్లేని మూడు అక్రమ నిర్మాణాలకు ఒకరు.. భారిషెడ్డు నిర్మాణానికి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా మరొకరు.. ఇద్దరు బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలపై, అటు రెవెన్యూ, ఇటు మున్సిపల్ అధికారులు బరితెగించి సహకరిస్తున్నారు.. ఈ వ్యవహారంలో "హెచ్‌ఎండిఏ–లోకల్‌బాడీస్" ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బుట్ట దాఖలు చేశారు.. రెవెన్యూ ఎన్‌వోసి తీసుకోకుండా ప్రభుత్వ స్థలం కలుపుకుని కబ్జాచేసి నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండగా..! అక్రమ కట్టడాలకు, షెడ్డుకు అనుమతులు లేకపోయినా..! ముడుపులకే ప్రాధాన్యత ఇచ్చారు.. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు..! హెచ్‌ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలను కూడా చిత్తు కాగితంలా పడేశారు..

## కూల్చివేసిన నిర్మాణాల్లో.. చకచకా పనులు..

అక్రమార్కులకు సహకరించడానికే.. దుండిగల్ రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయాలు ఉన్నాయా అనే అనుమానాలను రేకెత్తిస్తుంది.. బహుదూర్‌పల్లి సర్వే నెం.131 ప్రభుత్వ స్థలం ఆక్రమణ, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మూడు అక్రమ కట్టడాలపై 2024 అక్టోబర్ 17న రెవెన్యూ, మున్సిపల్ కూల్చివేతలు చేపట్టారు.. అక్రమార్కులు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఏమేరకు ముడుపులు ముట్టచెప్పారో కానీ.. మరుసటి రోజు నుండే యధావిధిగా పనులు చేస్తున్నారు.. మంగళవారం కూడా కూల్చిన నిర్మాణాల్లో దర్జాగా పనులు చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్, టిపిఎస్‌కి సమాచారం చేరవేసినా చర్యలు శూన్యం.



గతంలో హెచ్‌ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాల పాక్షిక చర్యలు.. ఫైల్‌ఫోటో..

# టైం ఫిక్స్.. సునితావిలియమ్స్ భూమ్మీద ఎప్పుడు కాలుపెడుతుందంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతీయ సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమిమీద కాలుపెట్టేందుకు డేట్ అండ్ టైం ఫిక్స్ అయింది..బుధవారం (మార్చి 19) తెల్లవారు జామును 3.17 గంటలకు ఆమె అమెరికాలోని ఫ్లోరిడాలో దిగనున్నారు. ఫ్లోరిడా సమీపంలో సముద్ర జలాల్లో స్పెస్ ఎక్స్ క్యాప్సూల్స్ ల్యాండ్ కానుంది. 9నెలలుగా వ్యోమగాములు సునితావిలిమయ్స్, విల్ మోర్ అంతర్జాతీయ స్పేస్ స్టేషన్ ) లోనే ఉన్నారు. ఎనిమిది రోజుల ప్రయోగం కోసం ISS కు వెళ్లారు సునితావిలియమ్స్, మరో ముగ్గురు వ్యోమగాములు. సాంకేతిక కారణాలతో తిరిగి భూమ్మీదకు రాలేకపోయారు. ఎట్టకేలకు 9నెలల తర్వాత భూమిని చేరుతున్నారు. నాసా వ్యోమగామిగా సునీతా విలియమ్స్ అనేక రికార్డులు సృష్టించారు. ఇప్పటికే మూడు స్పేస్ క్రాఫ్ట్ లలో ప్రయాణించిన ఆమె..స్పేస్ ఎక్స్ క్రూజ్ 9లో బుధవారం భూమిని తాకిన తర్వాత మరో రికార్డు సృష్టించనున్నారు. నాలుగు



అంతరిక్ష నౌకలలోప్రయాణించిన తొలి వ్యోమగామిగా సునితా విలియమ్స్ రికార్డుకెక్కనున్నారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమిపైకి ఇప్పటికే బయలుదేరారు. 2025, మార్చి 18వ తేదీ ఉదయం 10 గంటల 25 నిమిషాల సమయంలో.. అంతరిక్ష కేంద్రం (%×ూా%) ఇంటర్నేషన్ స్పేస్ సెంటర్ నుంచి డ్రాగన్ అన్ లాక్ అయ్యింది. 18 గంటల ప్రయాణం తర్వాత అమెరికాలోని ఫ్లోరిడా సమీపంలో డ్రాగన్ ల్యాండ్ అవుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎలన్ మస్క్ స్పేస్ ఎక్స్?కు చెందిన క్రూ 9 డ్రాగన్ ను నలుగురు వ్యోమగాములు స్పేస్ సెంటర్ కు వెళ్లారు. వాళ్లు స్పేస్ సెంటర్ లోకి ఎంటర్ అయిన 24 గంటల తర్వాత.. అదే క్రూ 9లో.. తొమ్మిది నెలల తర్వాత సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ తిరిగి భూమిపైకి బయలుదేరారు.

# ప్రపంచంలోనే హ్యాపీయెస్ట్ కంట్రీ భూటాన్.. అమెరికా రెడ్ లిస్టులో ఎందుకు ఉంది?

**హైదరాబాద్ పెన్ పవర్:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్..సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.. తీసుకుంటూనే ఉన్నారు. ఉద్యోగుల కోత, వలసదారుల బహిష్కరణ,ట్యాక్సులు ఇలా అనేక నిర్ణయాలతో అటు అమెరికా, ఇటు ప్రపంచ దేశాల్లో గుబులు పుట్టిస్తున్నారు.తాజాగా 43 దేశాలపై ట్రావెల్ ఆంక్షలు విధించేందుకు సిద్ధమయ్యారు. మొత్తం ప్రపంచ దేశాలను మూడు గ్రూపులుగా విభజించిన ట్రంప్..వాటిపై పూర్తిస్థాయి నిషేధం లేదా ప్రయాణాలు పరిమితం చేస్తూ లిస్టును తయారు చేశారు. ప్రస్తుతం ట్రంప్ పాలనా భద్రతాఅధికారులు, దౌత్య అధికారులుఈ ప్రతిపాదనను సమీక్షిస్తున్నారు. అయితే ఇండియా , చైనా సరిహద్దు దేశమైన అందమైన భూటాన్? కూడా డొనాల్డ్ ట్రంప్ నిషేధిత లిస్టులో ఉంది.. ప్రపంచంలో అత్యంత అనందకరమైన దేశాల్లో ఒకటైన భూటాన్ పై అమెరికా ఎందుకు నిషేధం ఎందుకు?ట్రావెల్ బ్యాన్ దేశాలను మూడు వర్గాలుగా విభజించినట్లు తెలుస్తోంది. రెడ్ లిస్ట్?లో11 దేశాలు, ఆరెంజ్ లిస్టులో 10 దేశాలు, ఎల్లో లిస్ట్ లో 22 దేశాలు ఉన్నాయి. రెడ్ లిస్టులో ఉన్న 11 దేశాల ప్రజలకు అమెరికాలో ప్రవేశానికి పూర్తిగా నిషేధించారు. ఆరెంజ్ లిస్టు దేశాలకు ప్రయాణంలో లిమిట్స్ ఉంటాయి. ఇక ఎల్లో




దేశాల ప్రజలకు భద్రతాపరమైన చెకింగ్స్ కోసం 60 రోజుల సమయం తీసుకుంటారు.

ఉగ్రదాడులు, జాతి భద్రతకు ముప్పు, విద్వేష పూరిత భావజాలాన్ని ప్రోత్సహించే వలస చట్టాలను ఉపయోగించుకునే ఇతర దేశాలకు చెందిన వారినుంచి అమెరికా ప్రజలను రక్షించేందుకు లక్ష్యమని ట్రంప్ చెబుతున్నారు.

**భూటాన్ పై ఎందుకు నిషేధం?**

ప్రపంచంలో సంతోషకరమైన దేశాల్లో భూటాన్ ఒకటి. ఈ దేశం అమెరికా రెడ్ లిస్టులో ఉంది. అంటే ఇక్కడి ప్రజలు అమెరికాకు వెళ్లడం నిషేధం. భద్రత, వలస విధానాల కారణంగా భూటాన్ ను అమెరికా ప్రభుత్వం రెడ్ లిస్టులో ఉంచేందుకు కారణాలుగా చెప్పే అవకాశం ఉంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ రిపోర్టుల ప్రకారం.. గతేడాది వీసా ఉల్లంఘనల్లో భూటాన్ 37శాతం పెరుగుదలను చూసింది.2019 DHS నివేదిక ప్రకారం..10% పరిమితిని మించి ఓవర్‌స్టే రేట్లు ఉన్న దేశాలలో భూటాన్ ఒకటి.ఆ తర్వాత చాడ్ (44.94%), జిబౌటి (37.91%), మౌరిటానియా (30.49%), ఇరాన్ (21.64%), ఆఫ్ఘనిస్తాన్ (11.99%) వంటి దేశాలు ఉన్నాయి. నిషేధం అమలు అయితే అమెరికా వెళ్లేందుకు, అక్కడ చదువుకునేందుకు, పనిచేసేందుకు భూటాన్ పౌరులకు ఇబ్బందులు తప్పవు. వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు,ఉద్యోగ అవకాశాలను కోరుకునే నిపుణులు ఎక్కువగా ప్రభావితమవుతారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్నవారికి తిప్పలు తప్పవు. అమెరికాలో ఉన్న భూటాన్ పౌరులు అదనపు తనిఖీలు ఎదుర్కొవాల్సి ఉంటుంది. వీసా పునరుద్దరణ కష్టంగా మారవచ్చు.

## దళిత కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలి: కూనంనేని



**హైదరాబాద్ పెన్ పవర్:**వర్గీకరణ అనేది పెద్ద ముందడుగన్నారు సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.ఎస్సీ వర్గీకరణ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ప్రతి ఒక్కరు ఈ బిల్లుకు మద్దతివ్వాల్సిందేనన్నారు. వర్గీకరణ అమలయ్యేలా కేంద్రంలో చట్టం తేవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత తేవడం సంతోషమన్నారు కూనంనేని. రెల్లి సామాజిక వర్గాన్ని గ్రూప్ 3లో కలిపారు. రెల్లి సమాజిక వర్గాన్ని గ్రూప్ 3లో పెట్టడం కరెక్ట్ కాదన్నారు. 2026 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ ఉండాలన్నారు. కొన్ని కులాలలు ప్రాతనిథ్యం లేవని చెబుతున్నాయి. అసంతృప్తితో ఉన్న కులాలతో ప్రభుత్వం మాట్లాడాలన్నారు కూనంనేని . కులం అనేది ఇండియాలో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు . వర్గీకరణతోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరకదన్నారు. దళిత కుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలన్నారు. కులానికి తెలివితేటలకు సంబంధం లేదన్నారు. ఎస్సీలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్నారు. దశాబ్దాలుగా ఈ రోజు కోసం ఎదురుచూస్తున్నామన్నారు కూనంనేని సాంబశివరావు.

## ఎట్టకేలకు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎంఎల్) నేత గుమ్మడి నర్సయ్య కలిశారు. ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన ముఖ్యమంత్రిని కలిశారు. రేవంత్ రెడ్డికి గుమ్మడి నర్సయ్య ఒక లేఖను అందజేశారు. మాజీ ఎమ్మెల్యేను రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యమంత్రిని కలవడానికి అవకాశం లభించడం లేదంటూ సుమారు పదిహేను రోజుల క్రితం గుమ్మడి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలవడానికి పలుమార్లు వెళ్లినప్పటికీ గేటు వద్దే ఆపేస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ లభించడంతో ఈరోజు ఆయనను కలిశారు.

## స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే.. దళితులకు అండగా కాంగ్రెస్

- మొదటి పేజి తరువాయి

చెప్పారు . ఉమ్మడి ఏపీకి దళితుడిని సీఎం చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు రేవంత్. దళిత బిడ్డ మీరా కుమారిని స్పీకర్ చేసిన చరిత్ర .. దళితుల అభ్యున్నతనికి అనేక నిర్ణయాలు తీసుకుంది కాంగ్రెస్సేనన్నారు రేవంత్ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వాదనలు వినిపించిందన్నారు రేవంత్. సుప్రీం తీర్పు వచ్చిన గంటసేపటికే ఎస్సీ వర్గీకరణపై సభలో ప్రకటన చేశాం. నూటికి నూరు శాతం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ఆనాడు చెప్పా. ఎస్సీ వర్గీకరణపై ఉత్తమ్ ఆధ్వర్యంలో మంత్రి వర్గ ఉప సంఘం వేశాం..ఆరుసార్లు ఈ కమిటీ భేటీ అయింది. 8 వేలకు పైగా వినతిపత్రాలను ఈ కమిషన్ తీసుకుంది. ఉపసంఘం సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్ వేసింది. ఏ ఒక్కరిక కూడా అన్యాయం జరగొద్దని కమిషన్ భావించింది. ఫిబ్రవరి 3న కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది. ఫిబ్రవరి 4న ఈ రిపోర్ట్ ను కేబినెట్ ఆమోదించింది అని రేవంత్ అన్నారు.రేవంత్ స్పీచ్ అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. బిల్లు ఆమోదం తెలపడంతో సీఎంకు ధన్యవాదాలు తెలిపారు మంత్రి దామోదర రాజనర్సింహా.

## యూనిఫాంలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్.. కానిస్టేబుల్‌పై కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:**బెట్టింగ్ యాప్ ప్రమోటర్లపై కొరడా ఝులిపిస్తున్నారుపోలీసులు. సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేస్తున్న యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్లపై కేసులు నమోదు చేస్తున్నారు పోలీసులు. ఇప్పటికే 11 మంది యూట్యూబర్లపై కేసులు నమోదు చేసిన పోలీసులు లేటెస్ట్ గా బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేసిన కానిస్టేబుల్ కిరణ్ గౌడ్ పై కేసు నమోదు చేశారు. హబీబ్ నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్‌గౌడ్ గత కొన్ని రోజులుగా టెలిగ్రామ్ చానెల్‌లో బెట్టింగ్ టిప్స్ ఇస్తున్నాడు. యూనిఫాంలో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న కిరణ్‌గౌడ్‌పై పంజాగుట్ట పీఎస్‌లో కేసు నమోదయ్యింది. కిరణ్ పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మార్చి 17న 11 మంది తెలుగు యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్లు విష్ణుప్రియ, బండారు శేషసాయిని సుప్రిత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతు చౌదరి , టేస్టీ తేజ, యాంకర్ శ్యామల, కిరణ్ గౌడ్, అజయ్, సన్నీ యాదవ్, సుదీర్ లపై గేమింగ్ యాక్ట్ కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 318(4), 3, 3(A), 4 TSGA, 66D ITA Act-2008 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ వల్ల అప్పుల పాలై తెలంగాణలో గతేడాది వెయ్యి మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో యువతతో పాటు చిరు వ్యాపారులు, చిరు ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రముఖ యూట్యూబర్స్?, సోషల్ మీడియా ఇన్?ఫ్లుయెన్సర్స్?తో యాప్స్?ను ప్రమోట్? చేయించుకుంటూ.. సామాన్యులను తమ విషవలయంలోకి యాప్స్? నిర్వాహకులు లాక్కుంటున్నారు. ఈ దందాకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వార్? మొదలైంది. బెట్టింగ్? యాప్స్? వ్యవహారాన్ని ప్రభుత్వం కూడా సీరియస్?గా తీసుకున్నది.

## విద్యార్థినులకు స్కూటీలు ఎప్పుడిస్తారంటూ ఎమ్మెల్సీ కవిత నిరసన..



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్కూలు విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే మరిచిపోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. దీనిపై మంగళవారం శాసనమండలి ఆవరణలో కవిత వినూత్నంగా నిరసన తెలిపారు. పార్టీ ఎమ్మెల్సీలతో కలిసి స్కూటీ కటౌట్లను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. 'ప్రియాంకా జీ.. స్కూటీ కహాహై (ప్రియాంక గారూ.. స్కూటీలు ఎక్కడ?)' అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా స్కూటీల పంపిణీకి ఎలాంటి చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ చివరకు విద్యార్థినులనూ మోసం చేస్తోందని ఆరోపించారు. స్కూటీలు అందించాలని విద్యార్థినులు ప్రియాంకా గాంధీకి పోస్ట్ కార్డులు రాస్తున్నారని, ఇప్పటికైనా ఆడపిల్లలకు స్కూటీలు అందించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసుల్లో ఏపీ టాప్.. తెలంగాణ స్థానం ఎంతంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:**ఎమ్మెల్యేలపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రాష్ట్రాల జాబితాలో ఏపీ టాప్ ప్లేస్?లో నిలిచింది. ఆంధ్రప్రదేశ్?లో మొత్తం 175 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. ఇందులో 138 మంది ఎమ్మెల్యేలపై (79 శాతం) క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదిక తేల్చింది. ఇందులో తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసనసభ్యులు 98 (56 శాతం) మంది. అధికార టీడీపీలో క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు అత్యధికంగా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న134 మంది టీడీపీ ఎమ్మెల్యేలలో 115 మంది తమ పేర్లపై క్రిమినల్ కేసులు ఉన్నాయని ప్రకటించారు. తద్వారా ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు ఎక్కువ ఉన్న రాష్ట్రంగా ఏపీ తొలి స్థానంలో నిలిచింది. 69 శాతంతో తెలంగాణ, కేరళ సంయుక్తంగా తర్వాత స్థానంలో ఉన్నాయి. తర్వాత స్థానాల్లో బీహార్ (66 శాతం), మహారాష్ట్ర (65 శాతం), తమిళనాడు (59 శాతం) రాష్ట్రాలు నిలిచాయి. కాగా, దేశంలోని 28 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీలలోని 4,123 మంది ఎమ్మెల్యేలలో 4,092 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను ఎన్నికల హక్కుల సంస్థ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విశ్లేషించింది. సరిగ్గా స్కాన్ చేయకపోవడంతో మిగిలిన 24 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించలేకపోయింది. వివిధ కారణాల వల్ల మరో ఏడు అసెంబ్లీ స్థానాలు ఖాళీలు ఉన్నాయి. క్రమంలో ఏడీఆర్ విశ్లేషణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలోని మొత్తం 4,092 మంది ఎమ్మెల్యేలలో కనీసం 45 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు నివేదిక ద్వారా స్పష్టం చేసింది. 1,861 మంది ఎమ్మెల్యేలు తమ పేర్లపై క్రిమినల్ కేసులు ఉన్నాయని ఈసీకి సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. వీరిలో 1,205 (29 శాతం) మంది ఎమ్మెల్యేలు హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు సహా తీవ్రమైన క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నారని ఏడీఆర్ రిపోర్టు పేర్కొంది.

# హైకోర్టునే తప్పుదోవ పట్టించినందుకు కోటి రూపాయల ఫైన్ విధించిన జడ్జి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి రూపాయల జరిమానా విధించారు. ప్రభుత్వ భూముల కబ్జా యత్నాలను హైకోర్టు అడ్డుకుంది. దీంతో.. హైకోర్టులో పెండింగ్ విషయం దాచి పిటిషనర్లు మరో బెంచ్ వద్దకు వెళ్లారు. హైకోర్టును తప్పుదోవ పట్టించేలా పిటిషన్లు వేయడంపై జస్టిస్ నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్‌లో ఆర్డర్ తీసుకోవడంతో పిటిషనర్లపై సీరియస్ యాక్షన్ తీసుకున్నారు. కోర్టును తప్పుదోవ పట్టిస్తే జరిమానా విధించిన సందర్భాలు గతంలో కూడా ఉన్నాయి. కానీ.. కోటి రూపాయల జరిమానా విధించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వాస్తవాలను దాచి కోర్టును తప్పదోవ పట్టించారనే కేసులో 2024 ఏప్రిల్?లో ఆదిబట్ల మాజీ చైర్‌పర్సన్ కె.ఆర్తికకు హైకోర్టు రూ.లక్ష జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కోర్టు సమయాన్ని వృథా చేశారని, అధికారులపై నిరాధార ఆరోపణలు చేశారని ఆ సమయంలో హైకోర్టు తప్పుపట్టింది.ఆధారం లేకుండా, పనికిమాలిన పిటిషన్ వేశారని ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. బీసీ మహిళనంటూ కోర్టు సానుభూతి పొందలేరని చెప్పింది. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిన కోర్టు, రూ.లక్ష జరిమానా సొమ్మును నాలుగు వారాల్లోగా లీగల్ సర్వీసెస్ అథారిటీకి జమ చేయాలని ఆదేశించడం అప్పట్లో చర్చనీయాంశమైంది.

# ఈడీ విచారణకు బీహార్ మాజీ సీఎం రబ్రీదేవీ




**హైదరాబాద్ పెన్ పవర్:**బీహార్ మాజీ ముఖ్యమంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ భార్య రబ్రీదేవిని ఈడీ విచారించింది.మంగళవారం (మార్చి18) విచారణలో భాగంగా రబ్రీదేవీ, ఆమె కూతురు, ఎంపీ మిసా భార్తీ, కొడుకు, ఎమ్మెల్యే తేజ్ ప్రతాప్ యాదవ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ముందు హాజరయ్యారు. ల్యాండ్స్ ఫర్ జాబ్స్ కేసులో వీరినిఈడీ విచారించింది. మరోవైపు ఈ కేసులో పాట్నాలో మాజీ సీఎం, ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ ను ఈడీ విచారించనుంది. ఈ కేసులో కొత్త కొత్త వాస్తవాలు బయటపడుతున్నందున మరోసారి విచారించనున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమని వారు సూచించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వీరి వాంగ్మూలాలను నమోదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కేసులో లాలూ ప్రసాద్, రబ్రీ దేవి, వారి చిన్న కొడుకు తేజస్వి యాదవ్‌లను ఈడీ గతంలో ప్రశ్నించింది. గతేడాది లాలూ కుటుంబ సభ్యులపై ఢిల్లీ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. రబ్రీ దేవి, వారి కుమార్తెలు మిసా భారతి, హేమాయాదవ్‌లతో పాటు మరికొంతమందిని నిందితులుగా పేర్కొంది.

కేంద్రంలో యూపీఏ ప్రభుత్వంలో ఉన్న సమయంలో రైల్వే మంత్రిగా ఉన్న లాలూ.. 2004 నుంచి 2009 మధ్య కాలంలో ఇండియన్ రైల్వేలో గ్రూప్ డి ఉద్యోగాల నియామకంలో అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలతో ఈడీ విచారణ చేస్తుంది. ఉద్యోగాలకోసం లంచంగా భూమిని ఇవ్వాలన్న ఆరోపణలతో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు ఆధారంగా లాలూ కుటుంబంపై మనీలాండరింగ్ కేసు నమోదు అయింది. ఈడీ చార్జిషీట్‌లో నిందితులుగా లాలూ ప్రసాద్ కుటుంబ సభ్యులు – రబ్రీ దేవి, మిసా భారతి,హేమా యాదవ్ ఉన్నారు. ఛార్జిషీట్‌లో పేరున్న మరో నిందితుడు హృదయానంద్ చౌదరి, రబ్రీ దేవి గోశాలలో మాజీ ఉద్యోగి, అతను అభ్యర్థులలో ఒకరి నుండి ఆస్తిని సంపాదించి, తరువాత దానిని హేమా యాదవ్‌కు బదిలీ చేసాడు" అని %జుణ% అభియోగాలు మోపింది.

మనీలాండరింగ్ కేసులో బుధవారం మరోసారి లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీదేవీ, ఎంపీ మిసా భార్తీ, ఎమ్మెల్యే తేజ్ ప్రతాప్ యాదవ్ లు ఈడీ ముందు హాజరు కానున్నారు.

# ఎండల నుంచి రిలీఫ్.. తెలంగాణలో మార్చి 21 నుంచి వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్ :**తెలంగాణలో ఎండలు అపుడే దంచి కొడు తున్నాయి.ఉదయం తొమ్మిది నుంచే బయటకు వెళ్లాలంటే జనం జంకుతున్నారు. ఇక మధ్యాహ్నం అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాసేపు ఉంటే చాలు మాడు పగుల్తదేమో నని అనిపిస్తోంది. అయితే హాట్ హాట్ సమ్మర్ లో చల్లటి కబురు చెప్పింది వాతావరణ శాఖ. వచ్చే మూ డు రోజులు కాస్త ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయని తెలి పింది. బంగాళాఖాతంలో కొన సాగుతున్న ద్రోణి కారణంగా తెలంగాణలో వర్షాలు పడతాయని వెల్లడించింది వాతావరణ శాఖ. మార్చి 21 నుంచి తెలంగాణలో వర్షాలు పడతా యని.. 22 న ఉరుములు మెరుపులు ఈదురుగాలితో కూడిన వర్షాలకు ఛాన్స్ ఉంద ని తెలిపింది. మార్చి 22న జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబా బాద్, వరంగల్, హన్మకొండ, జనగాం మరియు సిద్దిపేట జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు. దక్షిణ ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్న క్రింది స్థాయి గాలులు, ద్రోణి కారణంగా వచ్చే మూడు రోజులపాటు కాస్త ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వచ్చే మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య నమోదు కానున్నాయని తెలిపింది వాతావరణ శాఖ

# విజయ్ మద్యం తాగుతూ, హీరోయిన్లతో ఎంజాయ్ చేస్తున్నాడు.. అన్నామలై



**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళ నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్ పై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై సంచలన వ్యాఖ్యలు చేశారు. దళపతి విజయ్ తమిళనాడు ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాజకీయాలపై దృష్టిపెట్టకుండా తాగుతూ, హీరోయిన్ల నడుముపై చిటికెలు వేస్తూ ఎంజాయ్ చేస్తున్నాడని ఆరోపించారు. చెన్నైలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన అన్నామలై.. విజయ్ రాజకీయ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. నటుడు విజయ్ ఇంటినుంచే రాజకీయాలు చేస్తున్నాడు. రాజకీయాలపై దృష్టవిట్టకుండా సెట్స్ లో కూర్చొని సిగరెట్ తాగుతూ, మందు కొడుతూ, పాటలకు హిరోయిన్ల నడుమును తాకుతూ ఉన్నాడు.. నేను విజయ్ లా కాదు.. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నానని అన్నారు. అయితే మరోవైపు తమిళనాడు బీజేపీ తీరుపై టీవీకే నేతలు మండిపడుతున్నారు. తమిళనాడులో జరిగిన మద్యం కుంభకోణంపై బీజేపీ నిరసన వ్యక్తం చేయడం .. అంతా ఓ డ్రామా అని తమిళగ వెట్రి కజగం(టీవీకే) జనరల్ సెక్రటరీ ఆనంద్ తీవ్రంగా విమర్శించారు.

# నారసింహుడి సేవలో మిస్ యూనివర్స్.. ఆలయంలో పూజలు చేసిన విశ్వసుందరి



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఇవాళ విశ్వసుందరి(మిస్ యూనివర్స్) విక్టోరియా కార్ థెయిల్విగ్ దర్శించుకున్నా రు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధానాలయ ఈశాన్య దిశలో ఉన్న అఖండజ్యోతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తూర్పు రాజగోపురం నుండి త్రితల గోపురం గుండా ఆలయంలోకి చేరుకున్నారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామిని దర్శించుకుని ముఖ మంటపంలో స్వర్ణ ధ్వజస్తంభానికి మొక్కి గర్భాలయంలోకి వెళ్లారు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శిం చుకుని ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం చేయగా... ఆలయ ఈవో భాస్కర్ రావు లడ్డుప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



**హైదరాబాద్ పెన్ పవర్:** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన చెందిన కాంద్రపు అంజన్న (26) అనే వ్యక్తి కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు అంజన్న రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటినుండి కుటుంబంలో చిన్న చిన్న గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల ఈ గొడవలు విషయంలో మృతుని భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారం రోజుల కిందట పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. దీని తర్వాత మనస్తాపం చెందిన అంజన్న సోమవారం అర్ధరాత్రి తన ఇంట్లో ఎవరు లేని సమయంలో సెల్ఫీ తీసుకొని నా మరణానికి కారణం భార్య,అత్తమామలు మరియు కొంతమంది పెద్ద మనుషులు కారణం అని చెప్పి ఇంట్లో ఉరివేసుకున్నాడు. మృతునికి ఐదు రోజుల క్రితమే ఒక పాప జన్మించింది. దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. దండేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ : ఎంపీ చామల

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బీసీ కుల గణన చేసి అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడాని పట్టి చూస్తే అర్థమవుతుంది, ఒక మాట ఇస్తే మా ముఖ్యమంత్రి గారు మా మంత్రులు మా ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తుందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో కుల గణన చేశారు, గతంలో జనగణన చేశారు కానీ కులవారీగా జనగణన కాలేదు ఇప్పుడు కులగణనను శాస్త్రీయ పద్ధతులు చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారు. భారతదేశంలో ఢబులు ఇంజన్ సర్కార్ అని చెబుతూ, దేశవ్యాప్తంగా ఢబులు ఇంజన్ సర్కారు వస్తేనే బాగుపడుతుంది అంటున్నారు కానీ ఈరోజు మహారాష్ట్రలో చూస్తే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అభివృద్ధి వైపు చూడకుండా ఔరంగజేబు టుబ్ ను తీద్దామా క్రిమినల్ రైడ్స్ చేద్దామా అనే ఆలోచనతోటి ముందుకు పోతున్నటువంటిది ఈ డబ్బులు ఇంజన్ సర్కార్. ?రాష్ట్ర ఆర్థిక పరిస్థితు బాగా లేనందువల్ల మా ముఖ్యమంత్రి 30, 40 సార్లు కేంద్ర మంత్రులను కలవడానికి పోయాడు అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి అని తెలంగాణ ప్రజలు గమనించాలి. పక్క రాష్ట్రంలో పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తూ క్రిమినల్ రైడ్స్ తీసుకొస్తున్నారు కానీ తెలంగాణలో పట్టుదలతో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే దిశగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసారు. తెలంగాణలోని ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకుని అసెంబ్లీలో 42 శాతం ఆమోదం పొందిన ఈ బిల్లును పార్లమెంట్లో 2/3 వంతు ఆమోదింప చేయడానికి కృషి చేయాలన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏబిసిడి ప్లాన్లను కూడా అమలు చేయాలని కోరుతున్నాం . ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడుతూ వారిపై అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు.

# కేంద్రం సంచలన నిర్ణయం.. ఓటర్ ఐడీ ఆధార్ లింక్‌కు గ్రీన్ సిగ్నల్..!




**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ ఐడీకి ఆధార్ కార్డు అనుసంధానానికి సెంట్రల్ గవర్నమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంగళవారం (మార్చి 18)

కేంద్ర హోం కార్యదర్శి, శాసనసభ శాఖ కార్యదర్శి, ఆధార్ సీఈవో, యూఐడీఏఐ, ఈసీఐ సాంకేతిక నిపుణులతో సీఈసీ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని భారత ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి నిర్వాచన్ సదన్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఓటర్ ఐడీకి ఆధార్ లింక్ చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా.. ఓటర్ ఐడీకి ఆధార్ కార్డు అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో.. ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధాన ప్రక్రియను మొదలుపెట్టేందుకు ఈసీ సిద్ధమైంది.

ఈ మేరకు మంగళవారం (మార్చి 18) కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం 1950, సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా ఓటర్ ఐడీకి ఆధార్ లింక్ చేస్తామని తెలిపింది. యూఐడీఏఐ, ఈసీఐ సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతిక సంప్రదింపుల తర్వాత త్వరలోనే అనుసంధాన ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొంది. కాగా, దశాబ్దాల కాలం నుంచి భారత దేశ రాజకీయాల్లో ప్రధాన సమస్య నకిలీ, బోగస్ ఓట్లు. ఈ సమస్యను అధిగమించేందుకు ఈసీ విశ్వ ప్రయత్నాలు చేసిన నకిలీ ఓట్లను పూర్తిగా అరికట్టలేకపోతుందని విమర్శలు ఉన్నాయి.

ఒకే నెంబర్ తో పదుల సంఖ్యలో ఓటర్ కార్డులు ఉన్నాయని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. గతేడాది జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నకిలీ ఓట్లతోనే బీజేపీ విజయం సాధించిందని కాంగ్రెస్, పలు పార్టీలు పెద్ద ఎత్తున ఆరోపణలు చేశాయి. ఈ క్రమంలో ఐటర్ ఐడీకి ఆధార్ కార్డు లింక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో నకిలీ, బోగస్ ఓట్లకు చెక్ పడొచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తాం



**హుజురాబాద్: పెన్ పవర్:** రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు.

వసతులపై ఆరా తీశారు. 1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని, హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు. ఇంకోసారి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే కమలాపూర్ లో పట్టిన గతే హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం పడుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ కు వెయ్యికోట్ల నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు పనిచేయడం చేతకాక చేసేవారి మీద నిందలు వేస్తున్నడాని అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని అన్నారు.

**జర్నలిస్టులపై కౌశిక్ రెడ్డిది కపట ప్రేమ**

జర్నలిస్టుల గురించి కౌశిక్ రెడ్డి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందని గతంలో హుజురాబాద్ లో రిపోర్టర్ ను బూతులు తిడుతూ కొట్టిన వీడియోలు రైతులను అధికారులను అన్న మాటలు సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి జర్నలిస్టు సంఘాలకు తెలుసు అని అన్నారు.

అభివృద్ధిపై సోయిలేని కౌశిక్ రెడ్డి కనీసం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల గురించి కూడా ఆలోచించడంలేదని సకాలంలో పంచాల్సిన సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒక్క రోజు ముందు పంచితే లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం,మేము ఆలోచిస్తే తన రాజకీయ లబ్దికోసం పేద ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని ఇది ప్రజలు గమనిస్తున్నార.

# శాసన మండలిలో రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు

**పెంచుతూ రెండు వేరు వేరు బిల్లులు**

**శాసన మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

తెలంగాణ ఉద్యమ సమయంలో మన ఆకాంక్షలు తెలంగాణ ఏర్పడితే బడుగు బలహీన వర్గాలకు మనం ఆనాడు మన నాయకురాలు సోనియా గాంధీ చెప్పడం జరిగింది.తెలంగాణ ఏర్పడితే ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. వెనుకబడిన తరగతులు ఈ దేశ ప్రజాస్వామ్యం లో వెన్నె ముఖ లాంటి వారు వెన్నెముక ఉంటే మనిషి ఏవిధంగా బలంగా ఉంటారో ఆయా వర్గాలను బలోపేతం చేసుకోవడానికి రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా ఈ దేశంలో కుల గణన జరగాలని చెప్పారు. జిత్న అజాధి ఉత్నె ఇస్సేదారి అంశాన్ని చెప్పిన సందర్భంలో దేశంలో ఈ డిమాండ్ ను పార్లమెంట్ వేదికగా, వివిధ రాష్ట్రాల్లో గళాన్ని వినిపిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మా పార్టీ అధ్యక్షుడు సహచర మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి కలిసి దేశానికి ఆదర్శంగా ఉండేలా షెడ్యూల్ 9 లో చేర్చే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలి.

2017 లో అప్పటి టీఆర్ఎస్ 37 శాతం ప్రతిపాదనలు చేయడం జరిగింది

చట్టాల్లో ఉన్న అప్పటి పరిస్థితుల కారణంగా అది రాలేదు. 2019 జనవరి 12 న ఈ డబ్ల్యు ఎస్, రిజర్వేషన్ల కోసం 50 శాతం రిజర్వేషన్లు క్యాప్ ఎత్తివేస్తూ 103 రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది. రాష్ట్రంలో కూడా ఇందిరా సహాని ఇతర కేసుల్లో రాష్ట్రంలో కూడా ప్రామాణిక సర్వే ద్వారా లెక్కలు వేసి డెడికేటెడ్ కమిషన్ బీసీ కమిషన్ వేసింది.150 ఇళ్లకు ఒక ఎన్యుమారేటర్ ను వేయడం జరిగింది, వారికి 10 మందికి ఒక పరిశీలకుడిని పెట్టి లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల తో ఈ సర్వే చేయడం జరిగింది.

పూర్తి సమాచారంతో సభలో బిల్లు పెట్టడం జరిగింది ప్రధాన ప్రతిపక్ష నాయకులు బలహీన వర్గాల వ్యక్తి సోమవారం శాసన సభలో 42 శాతం రిజర్వేషన్లు పెంపు ఏకగ్రీవంగా బిల్లు అందించుకున్నం బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఎంఐఎం అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి

తమిళనాడు లో రాజ్యాంగ సవరణ 76 ద్వారా 68 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.

తమిళనాడును ఆదర్శంగా తీసుకుని ముందుకు పోదాం రాజకీయంగా భిన్న అభిప్రాయాలు ఉండచ్చు దేశానికి రోల్ మోడల్ గా ఈ బిల్లు ఉంటుంది.రాహుల్ గాంధీ జిత్నా అధాబి ఉత్నా ఇస్సెదారి అన్నారు

ఈ బిల్లు సింగిల్ వాయిస్ తో ఢిల్లీకి పంపిస్తా.

కేంద్ర మంత్రులు నాయకులు అందరూ సానుకూలంగా ఉండేలా మనమంతా ఉండాలి ఈ బిల్లు పెట్టగానే మా పని అయిపోయిందని మేము అనడం లేదు. ముఖ్యమంత్రి సోమవారం సభలో చెప్పారు ప్రధాన మంత్రి కలుస్తాం ప్రతిపక్ష నాయకుడు వంద మంది ఎంపీలు ఉన్నారు.హరీష్ రావు కూడా సభలో చెప్పారు రాజ్యసభలో మా సభ్యులు కూడా బలంగా వినిపిస్తారు అని చెప్పారు.అందరం కలిసి ఢిల్లీ వెళ్లి కలుస్తాం మద్దతు కొరతాం కాంగ్రెస్ ప్రతిపాదనను అన్ని పార్టీలు అంగీకరిస్తున్నాయి.

ఇది కేంద్రం అంగీకరిస్తుంది తెలంగాణ బిల్లు లోక్సభ రాష్ట్రంలో ఉన్న మేధావులు ఈ బిల్లుకు మద్దతుగా ఉండాలి. విద్యార్థి ఉద్యమం నుండి దీనికోసం పోరాడుతున్నాం బలహీన వర్గాల మంత్రిగా చారిత్రాత్మక నిర్ణయం.

ఒక ప్రతిపాదన చేసే అవకాశం నాకు వచ్చింది బీజేపీ నాయకులు అన్ని పార్టీల నాయకులు ఢిల్లీ కేంద్రంగా బిల్లు పాస్ చేసుకుందాం.

4 వ తేది వరకు పార్లమెంట్ ఉంది ప్రధాని కలుద్దాం రాహుల్ గాంధీ ఇప్పటికే ఈ నినాదాన్ని ఎత్తుకున్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చట్టాన్ని చేసే అవకాశం ఇచ్చారు. ఈ బిల్లు సహకరించి ఢిల్లీ ప్రభుత్వానికి తమిళనాడు మాదిరి అందరం కలిసి పోదాం జల్లి కట్టు ఉద్యమం మాదిరి ఆమోదించుకుందాం.

9 వ షెడ్యూల్ బ్రహ్మ పదార్థం కాదు.. 50 శాతం రిజర్వేషన్లు డబ్ల్యు ఎస్ కోసం క్యాప్ ఎత్తివేశారు. ప్రభుత్వానికి అందరూ సహకరించాలి అందరూ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# డెడికేటెడ్ కమిటి రిపోర్టు బయటపెట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదు,వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారు అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదు, ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? బీసీ వర్గీకరణ కోసం మోడీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు, నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు, ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవని అన్నారు.న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిమానం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే కేటాయించిన ప్రభుత్వం. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేదని అన్నారు. మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరా ల పాటు దూరం పెట్టడం బాధాకరం. బీసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది ఎంతో మంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటు వంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23% ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27% బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50% జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15% మాత్రమే సంపద ఉంది. ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భిన్న వృత్తుల సమాహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమనిఅన్నారు.

## కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం.

**బీసీ జేఏసీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్.**

**హైదరాబాద్ పెన్ పవర్:** :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని టీ బీసీ జేఏసీ భవన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని,బీసీ సంక్షేమ మంత్రి శాసనసభ లో అన్నట్లుగా బీసీ వర్గాలు వెనుక బడిన వర్గాలు కావు..వెన్నెముక వర్గాలేనన్నారు.రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని టీ బీసీ జేఏసీ తరపున కేంద్రాన్ని కోరుతున్నాం.పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు,విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొండా లక్ష్మణ్,కార్యదర్శి ముల్కస్తం శివ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్పుల ప్రకాష్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,లీగల్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల సత్యనారాయణ, మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేక పంటకు నిప్పు పెట్టుకున్న రైతు

**హైదరాబాద్ పెన్ పవర్:** చెరుకు వ్యవసాయం గిట్టుబాటు కాక ఒక రైతన్నతన చెరుకు తోట కు నిప్పు పెట్టుకున్నారు. దాదాపు 20 టన్నుల చెరుకు తోట అగ్నికి ఆహుతైయింది. కొత్తపెంట గ్రామానికి చెందిన రొంగలి వెంకటరావు రైతుమాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేస్తే గిట్టుబాటు కాకపోవడంతో రైతు మనోవేదనతో చెరుకు తోటకు నిప్పంటించుకున్న వైనం ఇది. ప్రతి సంవత్సరం 60 టన్నుల చెరుకు చోడవరం చక్కె ర కర్మాగారానికి సరఫరా చేసే వాడినని సకాలంలో పేమెంట్లు అయితే అంతా బాగుండేదని, నేడు చెరుకు. ఫ్యాక్టరీ యాజ్లోనే ఎండిపోతుందని ప్రతిరోజు పేక్టరీ మరమ్మ త్తులకు గురవుతుందని అన్నాడు. రైతు కూలీలకు వెంటనే పేమెంట్లు చేయవలసి ఉంటుందని ఫ్యాక్టరీ మాత్రం ఎప్పుడో డబ్బులు అకౌంట్ లో వేస్తోందని దీని వలన రైతులు ఇబ్బందులు పడుతున్నామన్నారు అప్పుల పాలు అవుతున్నామని అన్నారు. దీంతో ఇక్కడి నుంచి చెరుకు పట్టుకెళ్ళిన గిట్టుబాటు ధర రాదని పెట్టిన పెట్టుబడి రాదని ఆవేదన చెంది తోటకు అగ్గిపెడుతున్నట్టుగా తెలిపారు. రైతు ఇప్పుడు ఉన్న చెరుకును కూలీలను పెట్టి చేయించి సరికి సరఫరా చేస్తే నష్టమే తప్ప లాభం ఉండదని అందుకే ఏం చేయాలో తెలియక పం డించిన పంటకు నిప్పు పెట్టవలసి వచ్చిందని ఆవేదన చెందారు సుమారు 20 టన్నులు చెరుకు, 60వేలు నష్టం వాటిల్లిందని అన్నారు.

## ఎల్. బి. నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి మహిళా కమిషన్ సమన్లు

**హైదరాబాద్:** పెన్ పవర్:ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వ్యాఖ్యలపై మహిళా కమిషన్ సీరియస్ అయింది.ఎస్టీ మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ పై అసభ్యకర వ్యాఖ్యలకు చేసిన ఎల్. బి నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై మహిళా కమిషన్ లో ఫిర్యాదు చేసారు. జి.హెచ్. యం. సి ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద కలసి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు.మహిళా కార్పొరేటర్ సుజాత నాయక్ మధు యాష్కి తో హనీమూన్ కి వెళ్లారు అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మహిళా కమిషన్ సీరియస్ గా తీసుకున్నారు. కమిషన్ ముందు హాజరు కావాలంటూ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మహిళా కమిషన్ సమన్లు జారీ చేసింది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న మహిళా కార్పొరేటర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే మహిళా లోకాన్ని అగౌరవ పరచడమే అంటూ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## మైనర్ బాలికలతో వ్యభిచారం ముఠా గుట్టు రట్టు

**వరంగల్ పెన్ పవర్:** వరంగల్ నగరంలో మైనర్ బాలికలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ముఠా గుట్టు రట్టయింది. కీలక నిందితురాలు ముస్కు లత వ్యభిచార ముఠా నిర్వహిస్తుంది. మైనర్ లతో వ్యభిచారం చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని మైనర్ సెక్స్ రాకెట్ ఏర్పాటు చేసేందుకు ఓ యువతితో ప్లాన్ వేసింది. తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ సహాయంతో యువతి మైనర్ బాలికను ట్రాప్ చేసింది. తన లవర్ తో కలిసి మైనర్ బాలికకు మద్యం, గంజాయికి అలవాటు చేసింది. ఆపై ముఠా నర్సంపేట తీసుకెళ్ళి అత్యాచారం చేసింది. ముఠాలో కీలక నిందితురాలు లత, నవ్యతో పాటు అబ్దుల్ అఫ్నాన్, శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ లను పోలీసులు అరెస్టు చేసారు. .

## అప్లయ్..అప్లయ్ నో రిప్లయ్ :

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

### నేనే సీనియర్.. నాకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన ఆయన అప్లయ్..అప్లయ్ నో రిప్లయ్ అన్నట్లుగా ఇక్కడ నడుస్తోందని అన్నారు. తనకు తెలియకుండానే తన నియోజకవర్గంలోని ఓ ఈద్గా గ్రౌండ్ వద్ద సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారని నేను నా రెగ్యులర్ స్టైల్ లో వెళ్లి పగలగొట్టానని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే స్థలానికి పక్కన ఉన్న మరికొంత స్థలంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కోసం ల్యాండ్ ఇవ్వమంటే అధికారులు ఇవ్వలేకపోయారు. కానీ ఆ పక్కనే ఉన్న ఈద్గా గ్రౌండ్ లో లోకల్ ఎమ్మెల్యేను నా దృష్టికి తేకుండానే సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారన్నారు. అందుకే నాకు వేరే ఆప్షన్ లేక దాన్ని పగలగొట్టానన్నారు. అలాగే మిడ్ డే మీల్స్ లో విద్యార్థులకు ఎగ్స్ ఇవ్వడం లేదని ఆ పిల్లలకు మనం ఎగ్స్ ఇవ్వాలి కదా అన్నారు. నా నియోజకవర్గం పరిధిలోని అంశాలపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని నోట్ చేసుకుంటామని చెప్పడం కాదన్నారు. నాకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు. నాకు తెలుసు ఏం మాట్లాడాలో.. అందరికంటే సీనియర్ ఎమ్మెల్యేను నేను అంటూ కామెంట్స్ చేశారు. నూతన భవనాల నిర్మాణాల విషయంలో సోషల్ మీడియాలో చిన్నచిన్న పత్రికలతో బ్లాక్ మెయిల్ లో చేస్తున్నారు. వీరికి జీహెచ్ఎంసీ అధికారులు వణికిపోతున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్ చేసినా స్పందించరు కానీ సోషల్ మీడియా పర్సన్స్ ఫోన్ చేస్తే మాత్రం భయపడుతున్నారని అన్నారు. ఆ తర్వాత అధికారులు వారు కలిసి లావాదేవీలు చేసుకుంటున్నారని ఆరోపించారు. వీటిపై యాక్షన్ తీసుకోవాలని కోరారు.

## పైలాన్ కట్టిన పట్టణంలోనే నీళ్లు లేవు:

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల్లో ఐదో రోజు ఉదయం కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యలను లేవనెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతంగా మునుగోడు నియోజకవర్గం ఉందని, ఎంతో ప్రతిష్టాత్మకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటికి నల్లా అని చెప్పి మిషన్ భగీరథ కు 50 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చిందని.. ఇందులో పైలాన్ కట్టిన చౌటుప్పల్ పట్టణం లోనే నీళ్లు లేవని చెప్పుకొచ్చారు. మిషన్ భగీరథ కోసం వేలకోట్ల రూపాయల అప్పులు చేసి నిర్మించిన ప్రాజెక్టు వల్ల కాంట్రాక్టర్లు బాగుపడ్డారు కానీ దాని ఫలితాలు ప్రజలకు సరిగ్గా అందలేదని చెప్పుకొచ్చారు. రోజు రోజుకు ఎండల తీవ్రత పెరిగిపోతుండటం వల్ల నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలలో భూగర్భ జలాలు పడిపోయి పంటలు ఎండిపోతున్నాయని చెప్పుకొచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం చౌటుప్పల్ పట్టణానికి తాగునీటి కేటాయింపులు జరిగాయని, అక్కడ ఉన్న పరిశ్రమల వల్ల జనాభా పెరిగిందని, ఇప్పటి జనాభా ప్రాతిపదికన నీటి కేటాయింపులు లేకపోవడంతో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వెంటనే పరిష్కరించాలని కోరారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బాందిగా నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్:** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఉదయం.9:30 నుండి మధ్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్దులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహాశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు.

చీఫ్ సూప రింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షలు ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను



ఆదేశించారు.

పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలపై కాకుండా క్లోజ్డ్ వాహనాలలో పోలీస్ భద్రత నడుమ తరలించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారు లను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని. మున్సిపల్, పంచాయతి అధికారు లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.

పరీక్ష కేంద్రాలలో, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి వ్యర్దాలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించు సిబ్బందికి సైతం కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్స్, ఎలట్రానిక్ పరికరాలు అనుమతించడం వల్ల ఫోటోలు తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని, ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తక్షణమే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా రూట్లు వారిగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్టీసీ సిఎంకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై ప్రశ్నిస్తే వ్యక్తిగత దుషణలు చేయడం సరికాదు

**ములుగు: పెన్ పవర్:** ఇచ్చిన హామీలు నెరవేర్చలేనప్పుడు అధికార పార్టీ నాయకులు పదవుల్లో కొనసాగడం ఎందుకని చేసిన అభివృద్ధి పనులు ఏంటని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదు అని బీఆర్ఎస్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ అన్నారు. మంగళవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష గారి అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మరియు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై మొసలికన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమె మంత్రి అయ్యారు సీతక్క ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు ఇప్పుడు వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని ఈ నెల 15 వ తేదీన పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో



జరుగుతున్న అవకతవకలపై మా పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహరావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది.దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని ఖండించినారు.బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అని ప్రజలకి తెలుసునని సునీల్ అన్నారు.

దుర్గమ్ రమణయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంత డెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం మరియు మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని రమణయ్య విమర్శించారు.కాంగ్రెస్ నాయకులు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.అనంతరం ఏటూరునా గారం శివాలయం మాజీ చైర్మన్ తాడూరి రఘు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల పై ప్రశ్నించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మీనర్సింహరావును కాంగ్రేస్ పార్టీ మండల స్థాయి నాయకులు విమర్శించడం హేయమైన చర్య అన్నారు.కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో ఉపాధి పొందిన మీకు ఆయనను అనే హక్కు లేదని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చెలామణి అవుతున్న ఇర్సవడ్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ నుండి కార్పోరేషన్ చైర్మన్ పదవి కొరకు ఆశ పడుతూ అత్యుత్సాహంతో తన స్థాయి మరిచి మాట్లాడుతున్నాడని జీవిత గతాన్ని మరిచి మితిమీరిన ప్రేలాపన చేయడం పై వెంకన్నని హెచ్చరించారు.